మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



విజయవంతంగా
ఇంటింటి కుటుంబ సర్వే
గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల,నవంబరు 9 ప్రభాతవార్త: గద్వాల జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్, నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో నిర్మిస్తున్న ఈథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని అలంపూర్ శాసన సభ్యులు విజయుడుతో కలిసి గ్రామ ప్రజలు నిరసన తెలుపుతున్నారని, ఇట్టి వార్తను పొరపాటున సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను గ్రామంలో ప్రజలు అడ్డుకుంటున్నట్లు స్వతంత్ర వార్త టీవీలో ప్రసారం చేయడం పట్ల సంబంధిత రిపోర్టర్‌ను అడగగా, వార్త పొరపాటున ప్రసారమైనట్లు తెలియజేయడం జరిగిందని, వచ్చిన ఇట్టి వార్తలో వాస్తవం లేదని, ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మకూడదని, అసత్యవార్తలు ప్రచురించరాదని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేను నిర్వహించడం జరుగుతుందని, పొరపాట్లకు ఎలాంటి తావు లేకుండా ప్రణాళిక బద్ధంగా జిల్లాలో ఈరోజు ఉదయం నుండి అన్ని గ్రామాలలో సర్వే విజయవంతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ నిర్భయంగా పూర్తి సమాచారాన్ని ఇమ్యునరేటర్‌లకు అందజేస్తూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

జిల్లా కలెక్టర్ సంతోష్

ప్రతి పోలింగ్ బూత్‌లో
ఓటర్ల జాబితా ప్రదర్శించాలి
వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు 9 ప్రభాతవార్త: ప్రతిపోలింగ్ బూతులో ఓటర్ జాబితాను ప్రదర్శించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపైన్ డేస్ లో ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలోని 179,బండారు నగర్ లోని 153, 155,156 ఇందిరా నగరలోని 117 పోలింగ్ బూత్‌లను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ బూత్ లలో ఓటర్ జాబితాలను తప్పక ప్రదర్శించాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఓటర్ జాబితాలో డబల్ ఓట్లు ఉంటే వాటిని ఫారం 7 ద్వారా తొలగించాలని, మార్పులు ఏమైనా ఉంటే ఫారం 8 ద్వారా చేయాలని సూచించారు. 1.1.2025 నాటికి 18 ఏళ్ళు నిండిన యువత ఎవరైనా కొత్తగా ఓటర్ గా నమోదు చేసుకోవలనుకుంటే ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకోసం బీఎల్ఓలు ఇప్పుడు అందుబాటులో ఉంటారని. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఎవరైనా ఓటర్లు మరణించిన పక్షంలో వారిని జాబితా నుంచి తొలగించాలని సూచించారు. బీఎల్ఓ అప్లికేషన్ ద్వారా సవరణలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తహశీల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, బీఎల్ఓలు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్

మహారాష్ట్ర ప్రచారంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి
మాణిక్ రావు ఠాక్రే గెలుపే లక్ష్యంగా ప్రచారం

వనపర్తి ప్రతినిధి నవంబరు 9 ప్రభాతవార్త : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకను పురస్కరించుకుని శనివారం దీగ్రస్ అసెంబ్లీ అభ్యర్థి మాణిక్ రావు ఠాక్రే గెలుపే లక్ష్యంగా ఎమ్మెల్యే మెఘారెడ్డి విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నారు. శనివారం స్థానిక ఎంపి సంజయ్ దేశ్‌ముఖ్, పవన్ జైస్వాలతో పాటు నియోజకవర్గంలోని నేర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేఘారెడ్డి మాట్లాడుతూ దీగ్రస్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి భారీ స్పందన లభిస్తోందని మాణిక్ రావు ఠాక్రే విజయాన్ని ఎవరు ఆపలేరనీ వారు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి దీగ్రస్ నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నా రని, అలయన్స్ పార్టీ అభ్యర్థి అయిన మాణిక్‌రావు ఠాక్రే అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ పార్టీల నాయకులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది
పదేళ్లలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 9 ప్రభాతవార్త : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా విద్యా వ్యవస్థకు ఎంతో తీవ్ర నష్టం జరిగిందని, ఉపాధ్యాయ నియామకాలు చేయకపోవడం చేత పది సంవత్సరాల విలువైన కాలాన్ని విద్యార్థులు నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 11 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ పునరుజ్జీవం కోసంనిరంతరం కృషి చేస్తున్నారని ఆయనస్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక సంఖ్యలో పేద, మధ్య తరగతి విద్యార్థులే ఎక్కువగా చదువుకుంటారని ఆయన అన్నారు. అనంతరం ఉర్దూ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే ఉర్దూ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఖాజా కుతుబుద్దిన్, షకీల్ అహ్మద్, అన్సారీ, మహ్మద్ నిజాముద్దిన్, అబ్దుల్ సలాంఖాన్, నయీ, సిద్ధిఖి, ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, గట్టు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎలాంటి తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలి
వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు 09 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో కుటుంబ వివరాల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఎన్యూమరెటర్లు వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ లోని ఇందిరా కాలనీ, రామ్ నగర్ కాలనీలలో సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా సర్వే జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి ఎన్యూమరేటర్ల వివరాలు సేకరిస్తున్న - మిగతా3లో..

సర్వే జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి

- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి
- క్షేత్రస్థాయిలో కలెక్టర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలి
- తెలంగాణ సర్వే ప్రక్రియను దేశం గమనిస్తోంది
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు

మహబూబ్‌నగర్ బ్యూరో,వనపర్తి ప్రతినిధి, నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నారాయణపేట , గద్వాల నవంబరు 9 ప్రభాతవార్త : జిల్లాలో హౌసింగ్ లిస్టింగ్ పూర్తి చేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు ఎన్యుమరేటర్లతో సర్వే ప్రక్రియను పకడ్బందీగా నమోదు చేసే విధంగా తగుచర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి ల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యుమరేటర్లు, జిల్లా కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సందర్శించి సర్వేను పరిశీలించాలన్నారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం నిర్దిష్ట వ్యవధిలోగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. డిప్యూటి సీఎంతో విడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం సర్వేలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వే కోసం జారీ చేసిన బుక్ లెట్‌లోని అంశాలలో ప్రకారంఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని, ఫారంలో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్‌లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డిఆర్‌డిఓ నర్సింహులు, ముఖ్య ప్రణాళిక అధికారి రవిందర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్‌లో.. దేశంలోనే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాలు రూపొందించడానికి అవసరమైన సమాచారం సేకరణ కొరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రజలందరు సహకరించి సర్వేను పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలు ఉన్నత స్థాయి అధికారులతో కలిసి శనివారం నుంచి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి బదావత్ సంతోష్ పాల్గొన్నారు.సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లకు సమాచారమివ్వాలన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్వేలో భాగస్వాములయ్యేలా ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహద పడుతుందన్నారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిల్లోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎన్యూమరేటర్లు సేకరించే డేటా ఖచ్చితత్వాన్ని కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ చొప్పున కేటాయించాలని, సూపర్‌వైజర్లను జిల్లా అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్‌లెట్‌లో మొత్తం 56 అంశాలున్నాయని, ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచార సేకరణ నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్‌వైజర్లు, మండల ప్రత్యేకాధికారులు పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. ఎన్యూమరేటర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని, అదనంగా ఎన్యూమరేటర్లను ఏర్పాటు చేసుకోవాలని, సూపర్‌వైజర్లతో జిల్లా అధికారులతో నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని, డేటా ఎంట్రీ చేయడానికి అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎన్యూమరేటర్లకు కావాల్సిన సామాగ్రిని అందుబాటులో ఉంచాలని, వారికి తలెత్తే సందేహాలను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలన్నారు. సర్వే విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ గోపాల్, డీఈఓ గోవిందరాజులు, డీఆర్‌డీఎపీడీ చిన్న ఓబులేష్, సీపీఓ లక్ష్మయ్య, కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



విసిలో మాట్లాడుతున్న డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క

వీసిలో పాల్గొన్న కలెక్టర్ విజయేంద్ర, అదనపు కలెక్టర్, జిల్లా అధికారులు

వనపర్తిలో.. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. శనివారం సమగ్ర కుటుంబ సర్వే కీలక దశ మొదలైన నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ,చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్లు మానిటర్ చేయాలని, తప్పులు లేకుండా సర్వేను ముందుకు తీసుకుళ్లాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయడానికి వచ్చే సిబ్బందికి అవసరమైన వివరాలతో ప్రజలు సమకరించాలని, ప్రజలు ఎలాంటి అవమానాలు పెట్టుకోకుండా సిబ్బందికి విరాలు తెలపలని కోరారు. ఇప్పటికే హౌస్ లిస్టింగ్ పూర్తి అయిందని,ఇక సర్వేలో ఎలాంటి పొరపాట్లు, తప్పులు లేకుండా వివరాలు సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్యూమరేటర్లకు ఎలాంటి అనుమానాలు ఉన్నా సూపర్వైజర్లతో సమన్వయము చేసుకోవాలన్నారు.జిల్లాలో మొత్తం 1392 ఎన్యుమరేటర్ బ్లాక్ లలో, ఎన్యుమరేటర్లు కుటుంబ వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, ప్లానింగ్ శాఖ అధికారులు భూపాల్ రెడ్డి, భగవాన్,మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, తహశీల్దార్లు రమేష్ రెడ్డి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో.. హౌస్ లిస్టింగ్ పూర్తి చేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఇంటింటి సర్వే ప్రారంభవుతున్న నేపథ్యంలో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు -మిగతా4లో..

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ బదావత్ సంతోష్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

ప్రజల ప్రాణాలను హరించే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు రద్దు చేసుకోవాలి

పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో పరిశ్రమ ఏర్పాటు స్థలం వద్ద రైతులతో కలిసి నిరసన తెలిపిన అలంపూర్ ఎమ్మెల్యే

పరిశ్రమ ఏర్పాటు రద్దు చేయాలని ముఖ్యమంత్రికి ఫ్యాక్స్ ద్వారా ఎమ్మెల్యే లేఖ

ఇటిక్యాల,నవంబరు 9 ప్రభాతవార్త : ప్రజల ప్రాణాలను హరించే ప్రజలకు, రైతుల పొలాలకు పర్యావరణానికి హాని కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని అదేవిధంగా ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల ప్రజలకు పంట పొలాలకు జరిగే నష్టాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గ్రామ ప్రజల తరపున లేఖ ద్వారా కూడా ఫ్యాక్స్ పంపినట్లు అవసరమైతే వచ్చే అసెంబ్లీ సమావేశాలలో కూడా ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల జరిగే నష్టంపై ప్రభుత్వానికి వివరిస్తానని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు స్పష్టం చేశారు. అలంపూర్ నియోజకవర్గం రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ప్రభుత్వాలు ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతుండగా ఇప్పటికే గ్రామస్తులు నిరసనలు వ్యక్తం చేయడంతో వారికి మద్దతుగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు శనివారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పరిశ్రమ ఏర్పాటు చేసే చోట పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో గ్రామస్తులతో కలిసిరోడ్డుపై బైఠాయించి రైతులకు మద్దతుగా సంఘీభావం ప్రకటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ పెద్ద ధన్వాడ గ్రామ శివారు పరిధిలో ప్రజలకు ప్రజా జీవనానికి హాని కలిగించే ఇథనాల్ ఫ్యాక్టరీని నిర్మించే ఆలోచన ఉపసంహరించుకోవాలని పచ్చని పొలాలకు, ప్రజల ప్రాణాలను హరించే ఫ్యాక్టరీని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల గాలి, నీరు, ప్రజలు తినే ఆహారం కలుషితం అవుతుందని, దీనివల్ల ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని, గ్రామంలో రైతులు పండించే పచ్చని పంట భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయని పంట పొలాలు దెబ్బతిని ప్రజల ఆరోగ్యాలు పాడవుతాయన్నారు. అదే విధంగా ప్రజలతో చర్చించకుండా ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ శివారు పరిధిలో యాజమాన్యం ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు నిబంధనలకు విరుద్ధంగా ఉందన్నారు. కనీసం గ్రామ పంచాయతీ అనుమతి కూడా లేకుండా పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు సరికాదని, అలాగే పరిశ్రమ నిర్మాణం కోసం సేకరించిన భూమి పక్కన గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో దళితులకు ఇచ్చిన 3 ఎకరాల భూ పంపిణీ ఉందని దాదాపు 156 ఎకరాలు - మిగతా4లో..

గ్రామస్తులతో కలిసి బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే

గ్రామ ప్రజలకు సంఘీభావంగా ఫ్యాక్టరీ ఏర్పాటు రద్దు చేసుకోవాలని నరసన చేస్తున్న దృశ్యం

నేడు సీఎం రేవంత్‌రెడ్డి రాక
ఘాట్ రోడ్డు నిర్మాణానికి సీఎం భూమిపూజ
భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, డిఐజి

భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, డిఐజి

చిన్నచింతకుంట,నవంబరు 9 ప్రభాతవార్త : భక్తుల ఇలవేల్పు, పేదల తిరుపతిగా పేరు గాంచిన శ్రీ కురుమూర్తి స్వామి దర్శనానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు రానున్నారు. సీఎం రాక సందర్భంగా హెలిప్యాడ్ నుంచి స్వామివారి దర్శనానికి వెళ్లే ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, డిఐజి ఎల్ఎస్ చౌహాన్ పరిశీలించారు. శనివారం హెలిప్యాడ్ వద్ద, దర్శనానికి వెళ్లే మెట్ల మార్గాన్ని, రాజగోపురం పక్కన భక్తులను ఉద్దేశించి ప్రసంగించే సభ స్థలాలను ఎమ్మెల్యే డిఐజితో కలిసి పరిశీలించారు. ఆదివారం ఉదయం 10.30లకు శ్రీ కురుమూర్తిస్వామి దేవస్థానానికి చేరుకుంటారు. రాజగోపురం పక్కన రూ.110 కోట్లతో నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్‌తో పాటు స్వామివారి గుట్టపైకి ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సీఎం భూమిపూజ చేస్తారు. అక్కడి నుంచి భక్తుల దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సీఎం రేవంత్ దర్శనానికి వెళ్తారు. దర్శనానంతరం రాజగోపురం పక్కన స్టేజీ పై నుంచి భక్తలనుద్దేశించి సీఎం మాట్లాడతారని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం రాక సందర్భంగా సుమారు 800ల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డిఐజి ఎల్ఎస్ చౌహాన్ తెలిపారు. జాతర మైదానంలోని పోలీస్ అవుట్ పోస్టులో నేటి సీఎం రాక భద్రతపై పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశంలో డిఐజీ పలు సూచనలు చేశారు. భద్రతలో ఎలాంటి లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు పోలీస్ - మిగతా4లో..

తప్పులు లేకుండా సమగ్ర సర్వే నిర్వహించాలి

మక్తల్ టౌన్,నవంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర సర్వేను ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా నిర్వహించాలని మక్తల్ మున్సిపల్ కమిషనర్ తెలిపారు. శనివారం మక్తల్ మండల కేంద్రంలోని మూడవ వార్డులో నిర్వహించిన ఇంటింటి సమగ్ర సర్వేను మక్తల్ స్పెషలాఫీసర్ జాన్ సుధాకర్, మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్యుమరేటర్స్ కొనసాగుతున్న ఇంటింటి సర్వేలో ఫామ్స్ నింపే సమయంలో తప్పులు లేకుండా రాయాలని అలాగే ప్రజలు కూడా సర్వే నిర్వహించే సిబ్బందికి వాస్తవాలు ఉన్నవి ఉన్నట్లు చెప్పి సర్వేలో రాయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహించే సిబ్బంది ఏమైనా అనుమానాలు ఉంటే మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో అడిగి తెలుసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్యుమరేటర్ బి.దీప తదితరులు పాల్గొన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

ఇంటింటి సర్వేను పరిశీలించిన అధికారులు

ఉప్పునుంతల,నవంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించడంతో శనివారం మండలంలో ప్రారంభమైన సమగ్ర ఇంటింటి సర్వేను మండల స్థాయి అధికారులు పరిశీలించారు. సర్వే శనివారం ప్రారంభం కావడంతో అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలో 87 బ్లాక్‌లుగా విభజించారు. 76 మంది ఎన్యుమరేటర్లతో సర్వే ప్రారంభించారు. మొదటిరోజు కావడంతో ఎన్యుమరేటర్లు ఎక్కడ తప్పులు జరగకుండా జాగ్రత్తలు పాటించారు. సర్వేలో ఇబ్బందులు పడకుండా ఎంపిడిఓ మోహన్‌లాల్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు పర్యవేక్షణ ముమ్మరంగా చేశారు. గ్రామాలలో ఎన్యుమరేటర్లకు వారు అడిగిన సమాచారాన్ని అందించి విజయవంతం చేయాలని ఎంపిడిఓ మోహన్‌లాల్ మండల ప్రజలను కోరారు. సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించిన వారిలో ఎంపిడిఓ మోహన్‌లాల్‌తో పాటు మండల విద్యాశాఖాధికారి చంద్రశేఖర్, తహసిల్దార్ కేశవ్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీ రాజ్ ఎఇ మహేష్, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, ఐకెపి ఎపిఎం సైదులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

సర్వేను పరిశీలిస్తున్న మండల స్థాయి అధికారులు

ఆలయ అదనపు గదులకు భూమి పూజ

పెబ్బేరు నవంబరు 9 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ఉన్న శ్రీశ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం ఎదురుగా ఆలయ కమిటీ సభ్యుల కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమం శనివారం ఉదయం 7 గంటల 9 నిమిషాలకు గణపతి పూజతో మొదలు అయ్యప్ప స్వామి శరణు ఘోషతో భూమి పూజ కార్యక్రమం అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులచే జరిగింది. ఈ కమ్యూనిటీ హాల్ పూజా కార్యక్రమం పురస్కరించుకొని మరో కొంతమంది భక్తులు వస్తు రూపేనా, ధన రూపేనా విరాళాలుగా ఇచ్చారు. ఇంకెవరైనా ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించాలని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ తెలియజేసింది. ఆలయ కమిటీ తరపున దాతల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సాయిబాబా ఆలయ కమిటీ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ

గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు ఘన సన్మానం

కొత్తకోట నవంబరు 9 ప్రభాతవార్త : వనపర్తి మున్సిపల్ కేంద్రంలోని శనివారం కొత్తకోట సగర ఉప్పర యువజన సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లంకాల గోవర్ధన్ సాగర్‌ని ఘనంగా సన్మానించారు. భవన నిర్మాణరంగంలో సగర ఉప్పరుల పాత్ర చాలా గొప్పదని అలాంటి సగర బిడ్డ గోవర్ధన్ సాగర్‌కు జిల్లా గ్రంథాలయం చైర్మన్ రావటం అభినందనీయం అని వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులు మోడల తిరపతయ్య సాగర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కురుమూర్తిసాగర్,ఉమ్మడి జిల్లాయూత్ మాజీ అధ్యక్షులు నరేంద్రసాగర్,మాజీసర్పంచ్ జయరాములు,పట్టణ అధ్యక్షులు యస్ పి సురేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి పి వినోద్‌సాగర్, కోశాధికారి సి కురుమూర్తి,కె రమేష్‌సాగర్, పి రాజబాబు, కె కృష్ణ, పి విజయ్‌కుమార్,పి రామాంజనేయులు, కె సురేష్,పి నవీన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చైర్మన్ ను సన్మానిస్తున్న సగర సంఘం సభ్యులు

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అమరచింత నవంబరు 9 ప్రభాతవార్త : అమరచింత మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ దగ్గర పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం పిఎసిఎస్ శ్రావణి రామ్మోహన్ శెట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలని ఆమె రైతులను కోరారు. అలాగే రైతులకు ప్రభుత్వం మద్దతు దరతో పాటు 500 బోనాసిస్తుందని రైతులందనూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రెడ్డి,మాసన్న సింగిల్ విండో డైరెక్టర్ చిన్న వెంకటరెడ్డి మాజీ మార్కెట్ వైస్‌చైర్మన్ నాగభూషణం గౌడ్ తో పాటు బిజెపి జిల్లా కార్యదర్శి మరాటి అశోక్ కుమార్ ,అమరచింత బిజెపి పట్టణ అధ్యక్షులు క్యామ భాస్కర్ ,భరత్ ,గంజి శంకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పిఎసిఎస్ వైస్ చైర్మన్

విద్యార్థులకు విజ్ఞానంపై ప్రదర్శన

కొత్తకోట నవంబరు 9 ప్రభాతవార్త : కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలోని రాక్ వుడ్ స్కూల్ పాఠశాలలో శనివారం కోలోక్వియంలో భాగంగా పాఠశాల బాలల విద్యార్థులకు విజ్ఞానంపై ప్రదర్శన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ ప్రదర్శనలో పలు అంశాలపై విద్యార్థులు ప్రాజెక్టుల ద్వారా వివరించారు. ఈ ప్రదర్శన కార్యక్రమం ముందుగా పాఠశాల యాజమాన్యం జ్యోతి ప్రజ్వాలనతో ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన విజ్ఞానంపై ప్రదర్శన నిర్వహించారు. పర్యావరణం పరిరక్షణ, అడవులలో జంతువుల సంరక్షణ, పక్షులను కాపాడుట వాటి జీవన విధానంపై ప్రదర్శన ఇచ్చారు. ఈ ప్రదర్శనలో విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొని సంతోషించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాధవి మాట్లాడుతూ మా పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఈ పోటీ ప్రపంచంలో కంప్యూటర్ పరిజ్ఞానం పిల్లలకు చాలా అవసరమని వాటిని కూడా నేర్పించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు క్రీడలు కూడా నిర్వహిస్తూ మానసికంగా నూతన ఉత్సవాన్ని నింపుతున్నామని తెలిపారు. అనంతరం ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన టీచర్లను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో నిక్కత్, వాసవి,ముబీనా, మమత,యాదమ్మ ,నందిని,సౌమ్య, ప్రత్యూష,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితోనే భూ పోరాటం

వీపనగండ్ల నవంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితోనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గాని వీపనగండ్ల మండలంలోని ఈ ప్రాంతాల్లో భూ పోరాటం నిర్వహించడం జరిగిందని సిపిఎం పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ ఆ పార్టీ సీనియర్ నాయకులు అల్పూరు భాస్కర్ రెడ్డి అన్నారు. వీపనగండ్ల మండల కేంద్రంలో వనపర్తి జిల్లా మూడవ మహాసభలు 10,11 తేదీలలో జరుగుతున్న సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న నాయకుల చిత్రపటాలను,పోస్టర్లను ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఈ ప్రాంతంలో 1982,84 లో పేదల పక్షాన నిలబడి పేదలకు భూములు పంచిన చరిత్ర ఉందని ఆస్ఫూర్తితోనే అనేక పోరాటాలు నిర్వహించి కరువులో అంబలి కేంద్రాలు ప్రారంభించి వృద్ధులకు ముసలివాళ్లకు అంబలి పోసిన ఘనత సిపిఎం పార్టీకి ఉన్నదని వారు తెలిపారు. అంతేగాక అప్పట్లో తూముకుంట గ్రామంలోని హరిజన ఉషన్న భూమిని భూస్వాములు ఆక్రమించుకుంటే పేదలు అంత కలిసి తిరగబడి చేసి ఆ భూమిని దక్కించుకున్నారని వారు తెలిపారు. అదే విధంగా అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు సిపిఎం పార్టీ పేదల పక్షాన నిలబడి కరువు విలయతాండవం చేస్తున్న సందర్భంలో అంబలి కేంద్రాలు గంజి కేంద్రాలు తెరవాలని ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పుడు గుమ్మడం గ్రామానికి వచ్చి వృద్ధులకు 200 ప్రవేశ పెట్టి పింఛన్లు ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇలాంటి అనేక పోరాటాలు ఈ ప్రాంతంలో నిర్వహించడం జరిగిందని ఆ స్ఫూర్తితోనే ఇక్కడ సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలు జరుపుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొడ్ల బాల్ రెడ్డి సంగినేనిపల్లి మాజీ సర్పంచ్ ఆర్ మౌలాలి, సిపిఎం నాయకులు ఎండి మహబూబ్బాషా ,మురళి ,జక్కుల ఆశన్న ,రామకృష్ణ ,ఆది, ఎండి కాజా ,వెంకటేశ్వర్ల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట చిత్రపటాల ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిపిఎం నాయకులు ఎండి జబ్బార్

ఇంటింటి సర్వేను పక్కాగా నిర్వహించాలి

ఎన్యుమరేటర్ల శిక్షణ శిబిరంలో ఆర్డీఓ మాధవి

ఉప్పునుంతల,నవంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి కుటుంబ సర్వే గ్రామాలలో పకడ్బందీగా నిర్వహించాలని అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారిణి మాధవి సూచించారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల రైతు వేదికలో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఎంపిడిఓ మోహన్‌లాల్ అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ శిబిరానికి ఆర్డీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటి సర్వేను సమగ్రంగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లు సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ మోహన్‌లాల్‌కు ఆర్డీఓ సూచించారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు గాను 87 బ్లాక్‌లుగా విభజించి 76 మంది ఎన్యుమరేటర్లతో సర్వే విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎంపిడిఓ మోహన్‌లాల్ వివరించారు. అనంతరం సమగ్ర కుటుంబ సర్వే సామాగ్రిని ఆర్డీఓ మాధవి చేతుల మీదుగా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు పంపిణీ చేశారు. ఈ శిక్షణా శిబిరంలో అచ్చంపేట ఆర్డీఓ మాధవితో పాటు ఎంపిడిఓ మోహన్‌లాల్, తహసిల్దార్ కేశవ్, మండల విద్యాధికారి చంద్రశేఖర్, మండల పంచాయతీ అధికారి నారాయణ, పంచాయతీరాజ్, ఏఈ మహేష్, ఈజీఎస్ ఎపిఓ సుదర్శన్‌గౌడ్, ఎపిఎం సైదులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓ మాధవి చేతుల మీదుగా సర్వే సామాగ్రి పంపిణీ

అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు

అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారిణి మాధవి

ఉప్పునుంతల,నవంబరు 9 ప్రభాతవార్త : 18 సంవత్సరాల వయసు పైబడిన వారికి ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని అచ్చంపేట రెవెన్యూ డివిజన్ అధికారిణి మాధవి సూచించారు. శనివారం మండల కేంద్రమైన ఉప్పునుంతల బూత్ లెవల్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాధవి మాట్లాడుతూ జనవరి 2025 సంవత్సరానికి గాను 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 28లోగా అర్హులైన వారు దరఖాస్తులు చేసుకుని తమ తమ బిఎల్‌ఓలకు అందజేయాలని ఆర్డీఓ మాధవి సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఓటుహక్కు కోసం చేసుకునే వారి దరఖాస్తులు స్వీకరించాలని బూత్ లెవల్ అధికారులకు ఆర్డీఓ అవగాహన కల్పించారు. కొత్తగా నమోదు చేసుకునే వారు ఫారం నంబర్ 6, మార్పులు చేర్పులు చేసుకునే వారు ఫారం నంబర్ 7ను పూర్తి చేసిన దరఖాస్తులను అందుబాటులో ఉన్న బిఎల్‌ఓలకు అందజేయాలని ఆర్డీఓ మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాధవితో పాటు స్థానిక తహసిల్దార్ కేశవ్, బిఎల్‌ఓలు భార్గవి, పద్మ, సరస్వతి, స్వప్న తదితరులు ఉన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ, తహసీల్దార్

సిపిఎం మహాసభలను విజయవంతం చేయండి

సిపిఎం జిల్లా నాయకులు బి వెంకటేష్

అమరచింత నవంబరు 9 ప్రభాతవార్త : సిపిఎం వనపర్తి జిల్లా 3వ మహాసభలు ఈ నెల 10,11న వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం వనపర్తి జిల్లా నాయకులు బి వెంకటేష్ పిలుపునిచ్చారు. శనివారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ అనేక ఉద్యమాలు చేసి పేదల పక్షాన నిలిచిన పార్టీ సిపిఎం పార్టీ అని ఆయన అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుందని ఆయన అన్నారు. సిపిఎం జిల్లా మహాసభలు పదో తేదీ వీపనగండ్లలో సాయంత్రం నాలుగు గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశామని ఈ మహాసభకు ముఖ్య వక్తగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం రాష్ట్ర నాయకులు సాగర్ సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ మహాసభకు జిల్లాలోని రైతులు కార్మికులు విద్యార్థులు మేధావులు భారీగా హాజరై సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు శంకర్ ,రాజు ,మల్లేష్ ,మహేష్ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బి వెంకటేష్

భక్తిశ్రద్ధలతో శనేశ్వరస్వామికి పూజలు

పరమ శివునికి రుద్రాభిషేక పూజలు

బిజినేపల్లి,నవంబరు 9 ప్రభాతవార్త : నంది వడ్డెమాన్ గ్రామంలో వెలసిన శ్రీ సార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి శనివారం ప్రత్యేకంగా తిల, తైలాభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ శనివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నట్లు తెలిపారు. కార్తీక సమయంలో శ్రవణా నక్షత్రం ఉన్న రోజున కోటి సోమవారం మనీ, ఈ రోజు పరమ శివునికి అభిషేకించిన పూజించిన దర్శించిన కోటి రేట్ల ఫలితం అందుతున్నట్లు భక్తుల విశ్వాసం అన్నారు. బ్రహ్మసూత్రం గల పరమ శివుని దర్శనం చేయడం పుణ్య ఫలితమని అన్నారు. భక్తుల శనిగ్రహ జన్మరిత్యా గోచార రిత్యా ఉన్న గ్రహదోష పరిహారానికి, శాంతి కొరకు శనేశ్వర స్వామిని నువ్వులనూనె, జిల్లెడుపూలు, జమ్మి, జిల్లెడు ఆకులతో స్వామి వారిని పూజించారని అన్నారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం , తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి.గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరేశేఖర్, ప్రభాకర్, పుల్లయ్య, ఆలయ అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, జయంత్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరమశివుడికి పూజలు చేస్తున్న సిబ్బంది

చదువుకుంటూనే సినీరంగ ప్రవేశం చేసిన నల్లమల బాల నటుడు

కష్టపడి చదివించిన తల్లి..

ఆనందంలో మునిగి తేలుతున్న దేవదారి కుంట తండా వాసులు

ఉప్పునుంతల,నవంబరు 9 ప్రభాతవార్త : చిన్నతనం నుంచి తన కొడుకు ఉన్నత శిఖరాలకు ఎదగాలంటూ ఎంతో కష్టపడి చదివించిన తల్లికి తన కుమారుడు వెండి తెరపై నల్లమల బాల నటుడు కాట్రావత్ హర్షవర్ధన్ అభినయం సర్వత్రా ఆకట్టుకుంటుంది. ఇటీవల విడుదలైన క సినిమాలో అద్భుత నటనకు ప్రశంసలు అందుకుంటున్నాడు. చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకొని పొట్టకూటి కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లిన హర్షవర్ధన్ కుటుంబం తల్లి శారద కృషితో సినీరంగంలో అవకాశం లభించింది. మండల పరిధిలోని దేవదారికుంట తండాకు చెందిన శారద భర్తను కోల్పోయి జీవనోపాధి కోసం కుమారుడు హర్షవర్ధన్‌తో హైదరాబాద్‌కు వెళ్లింది. ప్రస్తుతం కూకట్‌పల్లి ప్రాంతంలో జొన్నరొట్టెలు అమ్ముకుంటూ హర్షవర్ధన్‌ను చదివిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆరేళ్ల వయసు నుంచి డ్యాన్స్‌పై మక్కువతో డాన్స్ అకాడమీలో చేరి నిత్యం డాన్స్ ప్రాక్టీస్ చేసేవాడని ఆమె చెప్పారు. గత నాలుగు సంవత్సరాల నుంచి అతని ప్రతిభను గుర్తించిన డాన్స్ మాస్టర్, పలువురు సినీ రంగ పెద్దలు హర్షవర్ధన్‌కు సినిమాలలో అవకాశం కల్పించినట్లు ఆమె వివరించారు. గత రెండు సంవత్సరాల నుంచి వివిధ సీరియళ్లు, సినిమాలలో నటించినట్లు ఆమె తెలిపారు. బాలనటుడు హర్షవర్ధన్ భాష్యం స్కూల్లో 8వ తరగతి చదువుతున్నాడని ఆమె వివరించారు. బాల నటుడిగా రాణిస్తున్న నా కృషికి మా అమ్మే కారణమని హర్షవర్ధన్ తెలిపాడు. అమ్మ కృషి వల్లనే నేను ఈ స్థాయికి ఎదిగానని భవిష్యత్తులో మరింత కష్టపడి అమ్మా నాన్నలకు మంచిపేరు తీసుకువస్తానని హర్షవర్ధన్ పేర్కొన్నాడు. నల్లమల వాసులందరు క సినిమాను తప్పకుండా చూసి బాలనటుడు హర్షవర్ధన్ ఆశీర్వదించాలని తల్లి కోరారు.



హర్షవర్ధన్

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్

పెబ్బేరు నవంబరు 09 ప్రభాతవార్త : తెలంగాణ వ్యాప్తంగా రైతులు పండించిన వరి కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాల్లో భాగంగా పెబ్బేరు మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో పెబ్బేరు సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కోదండరాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవగా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మండలం సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి, శివసాయి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలస్వామి నాయుడు, చిరంజీవి, రమేష్, రాము, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం పార్టీ మహాసభలకు ముస్తాబైన వీపనగండ్ల మండలం

హాజరవుతున్న రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

వీపనగండ్ల నవంబరు 9 ప్రభాతవార్త : నేటి నుండి రెండు రోజులపాటు వీపనగండ్ల మండల కేంద్రంలో వనపర్తి జిల్లా మూడో మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఆ పార్టీ మహాసభలకు ఆ పార్టీ కార్యకర్తలు ఎర్ర తోరణాలు జెండాలు కట్టి మహాసభకు సిద్ధం చేశారు. ఈ మహా సభకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపీ ఎమ్మెల్యే అయినా తమ్మినేని వీరభద్రం,ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్ కిల్లి గోపాల్ తదితరులు హాజరవుతున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొడ్ల బాల్‌రెడ్డి ఆశన్న మురళి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీపనగండ్ల మండలంలో పేదల పక్షాన సిపిఎం పార్టీ నిలబడి వారికి అండగా ఉండడం జరిగిందని వారు తెలిపారు. ఈ ప్రాంతంలో సిపిఎం పార్టీ ఎర్ర జెండాకు ఎంతో ఆదరణ ఉందని అందుకోసమే ఇక్కడ పార్టీ మూడవ జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ మహాసభకు వనపర్తి జిల్లా నుండి దాదాపు 300 మంది ప్రతినిధులు హాజరవుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. 10వ తేదీన బహిరంగ సభ ఉంటుందని 11వ తేదీన ప్రతినిధుల సభ ఉంటుందని వారు తెలియజేశారు.

18 ఏళ్లు నిండిన వారు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

అమరచింత మండల తహసీల్దార్ రవికుమార్

ఓటు నమోదు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

అమరచింత నవంబరు 9 ప్రభాతవార్త : 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అమరచింత మండల తహశీల్దార్ రవికుమార్ కోరారు. భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే శనివారం అమరచింతలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకే శనివారం ఆదివారం రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు మీ యొక్క పోలింగ్ స్టేషన్ల వద్ద ఓటును నమోదు చేసుకోవాలని తహశీల్దార్ కోరారు. మండలంలోని బిఎల్వోలు ఓటర్ నమోదు కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అధికారులు బిఎల్వోలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

అమరచింత నవంబరు 9 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం చింతకుంట మండలంలోని శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ బీసీసెల్ మండల అధ్యక్షులు ఉసిరి విష్ణు కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హనుమంతు నాయక్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉదయం 12 గంటలకు శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని అమరచింత మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని వారు కోరారు.

చట్టాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

ప్రిన్సిపల్ సినియర్ సివిల్ జడ్జి టి.లక్ష్మి సూచన

గద్వాల, నవంబరు 9 ప్రభాతవార్త : చట్టాల గురించి ప్రతి బాలిక తెలుసుకోవాలని ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి టి లక్ష్మి అన్నారు. శనివారం గద్వాల పట్టణంలోని రెండవ రైల్వే గేట్ సమీపంలోని తెలంగాణ మైనారిటి రెసిడెన్షియల్ బాలికల కళాశాలను న్యాయమూర్తి సందర్శించారు. ఈ కార్యక్రమంలో లీగల్ అవెర్నెస్ ప్రోగ్రామ్ వారు చక్కగా బాలికలకు చట్టాల గురించి అవగాహన నిర్వహించారు . విద్య, వెద్యము బాలికలకు ఎంత అవసరమో విద్య యొక్క ఆవశ్యకతను బాలికలకు తెలియజెప్పారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థినిలు చక్కగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మానవ జీవితంలో ఎవరైనా తప్పులు చేయవచ్చు కానీ దానిని సరిదిద్దుకొని ముందుకు వెళ్లాలన్నారు. కళాశాల విద్యార్థినులకు ఏదైనా సమస్య ఉంటే కోర్టులో లీగల్ పుస్తకము ఏర్పాటు చేస్తామని అందులో సమస్య నమోదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలను మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేందర్, ఇక్బాల్, ప్రిన్సిపాల్ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలో మాట్లాడుతున్న సినియర్ సివిల్ జడ్జి

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

పాన్‌గల్ నవంబరు 9 ప్రభాతవార్త : మండల పరిధిలోని చింతకుంట గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ అనుష భర్త తిరుపతయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు సమాచారం తెలుసుకున్న ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మాజీ ఎంపీపీలు మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు మాజీ జెడ్పిటిసి రవికుమార్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,క్లాస్ 1 కాంటాక్ట్, తిరుపతయ్య సాగర్ శనివారం గ్రామనికి వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ సర్పంచులు పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అధైర్య పడవద్దని కుటుంబానికి అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు పరామర్శించిన వారిలో నాయకులు చంద్రశేఖర్ నాయక్, జయరాం సాగర్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి ,సుధాకర్ యాదవ్ ,వాల్మీకి నాయుడు,డైరెక్టర్ ఉస్మాన్, వీర సాగర్ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,జూపల్లి యువసేన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న డిసిసిబి చైర్మన్

ఈ నెల 11 నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ ప్రాక్టికల్స్

వనపర్తి టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త : ఈ నెల 11 నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ ప్రాక్టికల్స్ ప్రారంభమవుతాయని వనపర్తి కోఆర్డినేటర్ ప్రిన్సిపల్ రఘునందన్ ఒక ప్రకటనలో తెలిపారు. సైన్స్ గ్రూపుకు చెందిన విద్యార్థులు నవంబర్ 11 నుండి 26 వరకు డిగ్రీ మొదటి సంవత్సరం సెమిస్టర్ 2 ప్రాక్టికల్స్ తరగతులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు నిర్వహిస్తామని, విద్యార్థులు తమ ఐడి కార్డులతో హాజరు కావాల్సిందిగా తెలియజేశారు. 2021, 2022, 2023 సంవత్సరాలకు సంబంధించిన విద్యార్థులు ఏ బి సి ఐడి, 2024 విద్యార్థులు డి ఈ బి ఐడి లను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని, మొదటి రెండవ మూడవ సంవత్సరం సంబంధించి అడ్మిషన్లను ఈనెల 15 వరకు పొడిగించినట్లు ఆయన తెలిపారు.

బాధితులకు ఫోన్‌లు తిరిగి అప్పజెప్పిన పెబ్బేర్ ఎస్సై

పెబ్బేరు నవంబరు 9 ప్రభాతవార్త: పెబ్బేరు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన మన్యం యాదవ్ పెబ్బేర్ టౌన్‌కు చెందిన టి రాఘవేందర్ గౌడ్ తమ తమ ఫోన్లను పోగొట్టుకోనీ కంప్లైంట్ చేయగా. సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా తమ ఫోన్లను కనిపెట్టి వారి వారి ఫోన్లను అప్పగించడం జరిగింది. ఫోన్లు తిరిగి ఇచ్చినందుకు బాధితులు పెబ్బేర్ ఎస్సైకి కానిస్టేబుల్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. పెబ్బేరు ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు ఇచ్చిన కంప్లైంట్ లను వెంపటే పరిష్కారిస్తామని ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.

బాధితులకు ఫోన్లు అప్పజెప్తున్న పెబ్బేరు ఎస్సై

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మక్తల్,నవంబరు 9 ప్రభాతవార్త : విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మక్తల్ అధ్యక్షులు బి.గోపాలం డిమాండ్ చేశారు. మక్తల్ పట్టణంలో శనివారం నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పెన్షనర్స్‌కు రావలసిన ఆర్థిక పరమైన డబ్బులు సకాలంలో రాక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇవ్వాల్సిన ఐదు డిఏలు, కొత్త పిఆర్సీ, నగదు రహిత వైద్య సేవలు అందించాలన్నారు. పెన్షనర్సు అందరు ఈ నెల చివరిలోగా లైఫ్ సర్టిఫికెట్ ఎస్‌టిఓ కార్యాలయలో అందజేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బి.భాస్కర్, కోశాధికారి సిద్ది లింగయ్య, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్యప్రకాష్, జనార్ధన్, అరుణ, సుజాత, తులసప్ప, దేవయ్య, రాములు, అశోక్‌గౌడ్, సురెందర్‌లు ఉన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం మక్తల్ అధ్యక్షులు

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

మక్తల్,నవంబరు 9 ప్రభాతవార్త : కులగణనలో భాగంగా శనివారం నుంచి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబ రాలు చేసుకుని, మిఠాయిలు తినిపించుకున్నారు. కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్య క్షులు బి. గణేష్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకు లు కట్ట సురేష్, కోళ్ల వెంకటేష్, వల్లంపల్లి లక్ష్మణ్,కావలి తాయప్ప,గొల్లపల్లి నారాయణ,రహీం పటేల్, శంషుద్దిన్, వాకిటి శ్యామ్, వెంకటేష్, కున్సి నాగేందర్, నాగేష్, అబ్దుల్ రహమాన్, నూరుద్దిన్, ఫయాజ్, అసముద్దిన్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవికుమార్, నరసింహులుగౌడ్, నీలగౌడ్, ప్రవీణ్‌కుమార్, రాము, బోయ నరసింహ,నరసింహ, మధు, తిమ్మన్న, వాకిటి నాగరాజు, డి. నరసింహ పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

గద్వాల, నవంబరు 09 ప్రభాతవార్త : జనవరి ఒకటి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ అన్నారు. శనివారం ఇటిక్యాల మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఫారం 6 ద్వారా ఓటర్ నమోదు, ఫారం 7 ద్వారా అభ్యంతరాలు, ఫారం 8 ద్వారా అడ్రస్ మార్పు ల గురించి బిఎల్ఓ ను అడిగి ఎన్ని నమోదు అయ్యాయని తెలుసుకున్నారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం ఉందని ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ఓటరు చెక్ చేసుకుని బి ఎల్ ఓ దగ్గర ఓటరుగా పేరు లేకుంటే నమోదు చేసుకోవాలన్నారు. ఫారం 6, 7, 8 బిఎల్ఓ దగ్గర అందుబాటులో ఉంటాయని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన వారు రెండు కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, నివాస, వయస్సు, ధ్రువీకరణ పత్రం తీసుకొని రావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పోలింగ్ స్టేషన్లు 27, 28, 29 పరిశీలించి మరుగుదొడ్డి ర్యాంపులు తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. ఒకటి జనవరి 2025 నాటికి 18 సంవత్సరాల నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ శ్యాంసుందర్, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో ఎండి అజర్ ముయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లరాదు...

అధికారులకు జిల్లా కలెక్టర్ సంతోష్ ఆదేశాలు

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొనే ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులు లేకుండా సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శనివారం ఇటిక్యాల మండలం పెద్దదిన్నె గ్రామంలోని తొమ్మిదో వార్డులో నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ తనిఖీ చేశారు.అంగన్వాడి టీచర్ నారాయణమ్మ సర్వే నిర్వహిస్తున్న ఇంటిని పరిశీలించి సర్వేను తెలుసుకున్నారు. ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసి పొందుపరిచిన కోడ్ నెంబర్లను వేయాలన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పార్ట్ 1లో యజమాని వివరాలతో పాటు పార్ట్ 2 లో కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు వార్షిక ఆదాయం తదితర వివరాలను పొందుపరచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏన్యుమరేటర్ కు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ శ్యాంసుందర్, తాసిల్దార్ నరేందర్, ఎంపీడీవో ఎండి అజర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలి....

సమగ్ర కుటుంబ సర్వేకు వచ్చే ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించి సర్వే సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ కోరారు. శనివారం గద్వాల పట్టణంలోని రెండవ రైల్వే గేట్, అశోక్ నగర్ కాలనీలలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గృహ యజమానితో ఎన్యుమరేటర్ ఫారం పూర్తి చేయడం, కోడు నెంబర్లు నమోదు చేయడం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా సర్వే ఫారం క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి యజమానితో పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్ ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా పూర్తి సమాచారాన్ని సంబంధిత ఫారంలో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, తహసీల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరు నమోదు కార్యక్రమం వివరాలు ఎమ్మార్వో నరేందర్‌ను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సంతోష్

పెద్ద దిన్నె గ్రామంలో సర్వే వివరాలు పరిశీలన చేస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్, డీపీఓ శామ్ సుందర్

చిన్నారులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

బిజినేపల్లి,నవంబరు 9 ప్రభాతవార్త : ఆరోగ్యశాఖ ద్వారా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా ప్రతి బుధ, శనివారం గర్భవతులకు, నవజాత శిశువులకు, చిన్నారులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న సార్వత్రిక టీకాల పంపిణీ తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా టీకాల అధికారి డా. కె.రవికుమార్ నాయక్ శనివారం సూచించారు. మంగనూరు గంగారం ఆరోగ్య ఉప కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య ఉపకేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పుట్టిన ప్రతి శిశువుకు 100% వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లట్టుపల్లిలో నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం గర్భిణీలకు అమలు పరుస్తున్న ప్రధానమంత్రి స్వస్థ్ మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించి గర్భతులకు ఆరోగ్య సూచనలు, పలువురికి, వైద్య పరీక్షలు చేశారు. ప్రతి గర్భిణి తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం కావాలని సూచించారు. గర్భస్థ సమయంలో, ప్రసవ అనంతరం కూడా పౌష్టికాహారం తీసుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశా కార్యకర్తలు గర్భవతులను ఆరోగ్య పరీక్షలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వాసుపత్రికి మాత్రమే తీసుకువెళ్లాలని సూచించారు. ప్రసవం అనంతరం బాలింత సందర్శనలు సూచించిన తేదీలలో సందర్శించాలన్నారు. ఆమె ఆరోగ్యాన్ని గృహ సందర్శనలో విషయ సేకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.బి.ఆలోచన, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డా.తేజస్విని, ఆరోగ్య విస్తీర్ణ అధికారి బాదం రాజేశ్వర్, ఆరోగ్య కార్యకర్తలు టి.యాదగిరి, జి.నగేష్, చంద్రశేఖర్, విజయలక్ష్మి, జకియాబేగం, శశికళ, సుమిత్ర, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇమ్యునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డా. రవికుమార్

ఇంటింటి సమగ్ర సర్వేపై అపోహలు పెట్టుకోవద్దు

కొత్త దేవరపల్లి, నక్కలపల్లి గ్రామాలలో ఇంటింటి సమగ్ర సర్వేను పర్యవేక్షించిన జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్

ఇటిక్యాల,నవంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని నేటి నుండి 18వ తేదీ వరకు గ్రామాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా నిర్వహించాలని అలాగే ఇంటి యజమానులు పూర్తి సమాచారం వివరించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్ అన్నారు. శనివారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభం కాగా జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్ మండల పరిధిలోని కొత్త దేవరపల్లి, నక్కలపల్లి గ్రామాలలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేస్తుండగా ఎన్యుమరేటర్లు ప్రొఫార్మా ప్రకారం అడిగిన వాటికి పూర్తిగా పక్కాగా సమాచారం ఇవ్వాలని మాచారం ఇచ్చిన దానిపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. సమగ్ర ఇంటింటి సర్వేను తమకు కేటాయించిన ఇండ్ల బ్లాక్‌ల వారిగా ప్రతి కుటుంబాన్ని సమగ్రంగా సమయంలోగా తప్పులు లేకుండా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

కులగణన సర్వేను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి

కుల గణన బలహీన వర్గాలతో పాటు అందరికి లాభం

మాజీ జడ్పి చైర్మన్ సరిత తిరుపతయ్య

గద్వాల, నవంబరు 9 ప్రభాతవార్త : ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేపట్టడం జరుగుతుందని, దేశానికే ఈ సర్వే ఆదర్శం కానున్నదని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ సరిత తెలిపారు.శనివారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని,ఈ సర్వే ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు మేలు జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు కుల గణన సర్వే పై విమర్శలు చేస్తున్నారని రాజకీయం కోసమే వారు విమర్శిస్తున్నారని అన్నారు. భవిష్యత్తు లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నెరవేరుస్తామని ఆమె తెలిపారు.గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా నిధులు తెచ్చి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతామ్మన్నారు. గద్వాల పట్టణం లో వున్నా ఐటీఐ కళాశాల నిర్మాణం త్వరలో లోనే పూర్తి చేస్తామని, నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు బ్యాంక్ ల ద్వారా శిక్షణ ఇప్పించి ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఉపాధి కలిపిస్తామన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం ఇవ్వడానికి ప్రత్యేక మహిళా సభ్యత్వం చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేశవ్, నగర అధ్యక్షులు ఇస్సాక్, మధు బాబు, డీటీడీసీ నరసింహ, లక్ష్మణ్, భాస్కర్ యాదవ్, పెద్దోడి రామకృష్ణ,శ్రీనివాస్ గౌడ్, ఆనంద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ చైర్మన్ సరిత, మున్సిపల్ చైర్మన్ కేశవ్

పెబ్బేరు సంత స్థలం సాధనకై 2024 సంతకాల సేకరణ

సంతకాలు సేకరిస్తున్న సంత పరిరక్షణ సమితి సభ్యులు

పెబ్బేర్ నవంబరు 9 ప్రభాతవార్త: పెబ్బేరు సంత వివాదంలో ఉన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే అందులో భాగంగా ఆ సంత ను సాధించటానికి సంత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వేణుగోపాల స్వామికి ఆలయానికి చెందిన, సంత స్థలం సాధించడం కొరకు కార్యాచరణలో భాగంగా శనివారం సంతకు వచ్చే ప్రజల నుండి సంత సభ్యులు, పుర ప్రముఖులు కలిసి 2024 సంతకాల సేకరణ కార్యక్రమం మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని సంతకాలు విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి, సంత పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయవంతంగా సంతకాల సేకరణ జరుగుతుంది.

ఎన్యుమరేటర్లకు సర్వే సామగ్రి పంపిణీ

పాన్‌గల్ నవంబరు 9 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు సంబంధించిన సామాగ్రిని శనివారం మండల ప్రత్యేక అధికారిని డిఆర్డిఓ పిడి ఉమాదేవి ఎన్యుమరేటర్లకు పంపిణీ చేశారు.ఆమె మాట్లాడుతూ జిల్లాలో సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ప్రతిఇంటిని తప్పకుండా సందర్శించి ప్రతి అంశాన్ని ప్రొఫార్మాలో పొందుపరచాలని సూచిం చారు. ఈసందర్భంగా సర్వేకు సంబంధించిన సర్వే ఫామ్‌లు కోడ్ బుక్లెట్లుస్టాంపుప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోవిందరావు ఏఎస్ఓ ఉన్నారు.

సామగ్రి పంపిణీ చేస్తున్న డి ఆర్ డి ఓ ఉమాదేవి

ఎలాంటి తప్పులు లేకుండా

వివరాలు నమోదు చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

సర్వే జరుగుతున్న తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపాలిటిలోని మొత్తం170ఈబీలలో సర్వే మొదలు పెట్టాలని సూచించారు. 14 మంది సూపర్‌వైజర్లు ఎన్యుమరేటర్లకు పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజలు కూడా సర్వే సిబ్బందికి కావాల్సిన సమాచారాన్ని అందించడంలో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చంద్ర,ఆర్డిఓ సుబ్రహ్మణ్యం,తహశీల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు అందరూ సహకరించాలి

ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి

ఎమ్మెల్యే ఇంటి వద్ద సర్వే నిర్వహిస్తున్న అధికారులు

మక్తల్,నవంబరు 9 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేకు అందరూ తమవంతు సహకారం అందించి విజయవంతం చేయాలని మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా శనివారం ఎన్యుమరేటర్లు పట్టణంలో సంగంబండ రోడ్డులో గల ఎమ్మెల్యే ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 20 రోజుల పాటు ఇంటింటికి అధికారులు, సిబ్బంది తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వేపై తప్పుడు ప్రచారాలను ఏ మాత్రం పట్టించుకోకుండా ప్రతి ఒక్కరు సర్వేలో పాల్గొనాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అద్యక్షులు గణేష్, పట్టణ అధ్యక్షులు రవికుమార్, కట్ట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలో ఒక్క అంశాన్ని వివరిస్తున్న ఏన్యుమరేటర్లు

పెబ్బేరు నవంబరు 09 ప్రభాతవార్త : పెబ్బేర్ పట్టణంలో శనివారం రోజు సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఏన్యుమరేటర్లు ఒక్కొక్క ఇల్లు తిరుగుతూ ప్రతి ఒక్క అంశాన్ని వాళ్లకు పూర్తిగా వివరించి ఫారాన్ని నింపడం జరుగుతుంది. అనంతరం అధికారులు మాట్లాడుతూ స్వచ్ఛందంగా ప్రజలు మాకు సహకరిస్తున్నారని ఏన్యుమరేటర్ పెద్ది నాగ శేషు తెలియజేశారు.

ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై పిర్యాదు

వనపర్తి ప్రతినిధి నవంబరు 09 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై పిర్యాదు చేశామని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్ తెలిపారు. శనివారం పిర్యాదుచేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మాట్లాడం సరికాదని, రాజ్యాంగమైన పదవిలో ఉండి ఈ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలని మండిపడ్డారు. తెలంగాణ జాతిఎ తగా రాష్ట్రాన్ని కెసిఆర్ ఎంతో అభివృద్ధి చేసి దేశంలోనే ఒక మాడల్‌గా తీర్చిదిద్దారని తెలిపారు. అలాంటి వ్యక్తిపై ఇంకోసారి వ్యాఖ్యలు చేస్తే తిరిగి అంతకన్నా ఎక్కువ చేయగలుగుతామని హెచ్చరించారు.అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కార్యక్రమంలో లక్ష్మయ్య, శ్రీధర్ ,నాగన్న యాదవ్ , తిరుమల్, సూర్యవంశం గిరి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎం రేవంత్‌రెడ్డి రాక

మొదటి పేజీ తరువాయి

అధికారులు సమన్వయంతో భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. వీరి వెంట దేవస్థాన ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ రాములు, డీఎస్పీ వెంకటేశ్వర్లు, సిఐ రామకృష్ణ, ఎస్సై శేఖర్ తదితరులు ఉన్నారు.

సంపు నిర్మాణానికి భూమిపూజ.... జాతరకు వచ్చే భక్తులకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి గాను 200 కె.వి లీటర్ల సంపు నిర్మాణానికి శనివారం స్థానిక ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కురుమూర్తి దేవస్థాన అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తున్నామని, జాతర మైదానంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత నిర్మాణాలను చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలను హరించే ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటు రద్దు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఉండగా ఆ భూమిలో దళితులంతా పంటలు సాగు చేసుకున్నారని అలాంటి భూమి మొత్తం కాలుష్యానికి గురవుతుందని అంతేకాక 2009 సంవత్సరంలో వచ్చిన వరదల సందర్భంగా చిన్న ధన్వాడ గ్రామం ముంపునకు గురికాగా ఆగ్రామప్రజలకు ఇంటి స్థలాల కొరకు సేకరించిన భూమి కూడా ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే చోట కలదని ఇక్కడ ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందని ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులను గమనించకుండా ప్రజా అభిప్రాయ సేకరణ లేకుండా పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరికాదని ఎమ్మెల్యే మండిపడ్డారు. ప్రజల అభిప్రాయం లేకుండా పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం సరికాదని ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసం పని చేయాలి కాని ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా నడుచుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. అలంపూర్ నియోజకవర్గ ప్రజలను కాపాడుకోవడం నా బాధ్యత అని అలంపూర్ ఎమ్మెల్యే అన్నారు. పరిశ్రమ ఏర్పాటు రద్దు చేసుకోవాలని శనివారం పెద్ద ధన్వాడ గ్రామ ప్రజలతో చేపట్టిన నిరసన సంఘీభావ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య, అయిజ మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు వీరేష్, చిన్న ధన్వాడ నారాయణ, లక్ష్మన్న, పెద్ద ధన్వాడ జయరాంరెడ్డి, హనుమంతురెడ్డి, మోహన్‌రావు, అలెగ్జాండర్, నాగరాజు, మాచర్ల శ్రీనివాసులు, పరమేష్, ఈరన్నగౌడ్, పరమేశ్వర్‌గౌడ్, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

కొత్త ఓటుకు అవకాశం: తహసీల్దార్

ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

వెల్దండ, నవంబరు 9 ప్రభాతవార్త:18 ఏండ్లు నిండిన యువతీ,యువకులకు కొత్త ఓటరుగా నమోదు, ఓటర్ జాబితా సవరణలు చేసుకునే అవకాశంతో శని, ఆదివారాల్లో కల్పించినట్లు తహసీల్దార్ కార్తీక్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నమోదు కేంద్రాన్ని తహసీల్దార్ కార్తీక్‌కుమార్ పరిశీలించారు. బీఎల్ఓలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్ నమోదు చేసుకుంటారు. కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం 6, పేరు తొలగించుకునేందుకు ఫారం7, పేరు, చిరునామా, పోలింగ్ కేంద్రాల మార్పుకు ఫారం 8లో వివరాలను పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓలకు అందించాలని, అంతే గాకుండా ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 28వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లోని 39 పోలింగ్ బూత్‌లలో ఓటర్ నమోదు ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ శంకర్, బీఎల్ఓ మేర్లిన్, సహదేవ్ తదితరులు ఉన్నారు.

సమగ్రంగా ఇంటింటి సర్వేను నిర్వహించాలి

బిజినేపల్లి,నవంబరు 9 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని ఆర్డీఓ సురేష్ సూచించారు. ఇంటింటి సర్వేను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలని సూచించారు. సమగ్ర సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేదవారికి చేరేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సర్వేను స్వయంగా పరిశీలించి ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, రాజకీయ, వారిగా సర్వేలో వివరాలు నమోదులు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు తుచ తప్పక ప్రతి ఇంటికి వెళ్లి సమగ్ర సమాచారాన్ని నింపాల్సి ఉంటుందని అన్నారు. ఆధార్ కార్డు ప్రకారం ఖచ్చింగా వివరాలు నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్వేలో ప్రజలతో గౌరవంగా, హుందాగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సర్వే ప్రధాన ఉద్దేశంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు, ఎంపిడిఓ కథలప్ప, పంచాయతీ కార్యదర్శి మహేష్ సిబ్బంది శ్రీశైలం తదితరులు ఉన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందిగా నిర్వహించాలి

-ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి ఐఎఎస్

వెల్దండ, నవంబరు 9 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర సర్వేను పకడ్బందిగా నిర్వహించాలని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్య కార్యదర్శి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి ఐఎఎస్ అన్నారు. మండల కేంద్రంలో సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ నివాసంలో నిర్వహిస్తున్న సమగ్ర సర్వేను శనివారం ఆయన పరిశీలించి ఎన్యూమరేటర్లకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కుటుంబ వివరాలు పక్కగా సేకరించాలని స్పష్టం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సకాలంలో తప్పులు లేకుండా పూర్తయ్యేలా చూడాలన్నారు. సర్వే నిర్వహిస్తున్న ప్రాంతాల్లో ముందుగానే ఆ ఇంటి వారికి సమాచారమివ్వాలని, ఆధార్‌కార్డు, రేషన్ కార్డుతో పాటు ఇతర పత్రాలను దగ్గర ఉంచుకుంటే సమగ్ర సర్వే త్వరితగతిన పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఆర్డీఓ శ్రీను, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, ఆర్ఐ శంకర్, ఎంఈఓ చంద్రుడు, పంచాయతీ కార్యదర్శి గిరి తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ ఔదార్యం

సొంత ఖర్చులతో కార్మికులకు ప్రమాద భీమా

ఆత్మకూరు నవంబరు 9 ప్రభాతవార్త : ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ రవి కుమార్ యాదవ్ మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఔదార్యం చూపిస్తూ సొంత ఖర్చులతో ప్రమాద భీమా చేయించారు. శనివారం రోజు ఆత్మకూరులోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో తపాలా శాఖకు చెందిన అధికారులతో చర్చించి 30 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందికి 750 రూపాయలు చొప్పున 35వేల రూపాయలను చెల్లించి ప్రమాద బీమా వర్తింపజేసేలా ప్రీమియం చెల్లించారు గడిచిన నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎలాంటి పథకాలు అమలు చేయకపోవడం తో ఉదాసీనతగా తన వంతు సహాయ సహకారంగా జీవితాంతం కొనసాగే కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రమాద భీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లుగా మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ తెలిపారు ఉమ్మడి జిల్లాలోని మున్సిపల్ కార్మికులకు ప్రమాదా భీమా చేయించడం సంతోషించదగ్గ విషయమని తపాలా శాఖ అధికారులు కూడా మున్సిపల్ చైర్మన్ కుక్కది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ యాదవ్ మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి ఉద్యోగం

అంటే కత్తి మీద సాము వంటిది

విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

అయిజ నవంబరు 9 ప్రభాతవార్త : అయిజ మండల స్థాయిలో లో ఉద్యోగాన్ని విజయవంతంగా నిర్వహిస్తే రాష్ట్రంలో ఎక్కడైనా పని చేయవచ్చనే నానుడిని సార్థకం చేసిన వ్యక్తి ఎంఈఓ నరసింహులు అని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పోతుల మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ప్రస్తుత మండల విద్యాధికారి రాములు దయాల్ అధ్యక్షతన వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఏర్పాటు చేసిన ఎంఈఓ నరసింహులు వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు అయిజ ఎంఈఓ గా పనిచేసిన నర్సింహులు ఏనాడు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ఉపాధ్యాయ లోకాన్ని తమ బాధ్యతలు సక్రమంగా నిర్వహించడంలో సఫలీకృతులయ్యాడని అన్నారు. తానొవ్వక ఇతరులను నొప్పించక సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్లేవాడే ధన్యుడు అనే విధంగా పనిచేశాడన్నారు ఉపాధ్యాయులు రాజకీయ చైతన్యం ఎక్కువేనని దీనివల్ల సహజంగా ఉపాధ్యాయుల్లో రెండు మూడు సంఘాలుగా విరిగిపోయి అధికారులను ఇబ్బంది పెట్టడం సర్వసాధారణమని, కానీ నరసింహులు పట్ల అన్ని ఉపాధ్యాయ సంఘాలు సానుకూల ధోరణి ఉండడమే ఆయన పనితీరుకు అద్దం పడుతుందనీ ఆయన అన్నారు. కార్యక్రమంలో రాజోలి ఎంఈఓ భగీరథరెడ్డి, ఉప్పల కాంప్లెక్స్ హెచ్ఎం నరసింహులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు జగపతి రెడ్డి, రవీంద్ర ధీరా, ఆనంద్ రాజ్ , సురేష్, కృష్ణ,భీమేశ్వర్ రెడ్డి ఉపాధ్యాయ సంఘ నాయకులు హాజరుకాగా, వివిధ గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు నరసింహులు ను ఘనంగా సన్మానించారు.

సర్వే ప్రక్రియను నిబద్ధతతో పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు.

నారాయణపేటలో.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే ప్రక్రియపై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతికుమారి ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్యమంత్రి కలెక్టర్లు, ఎన్యుమరేటర్లతో నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలన్నారు. సర్వే ప్రక్రియను యావత్ దేశం మొత్తం తెలంగాణను గమనిస్తున్నది. విడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ విసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, హౌసింగ్ లిస్టింగ్ పూర్తి చేసుకుని నేటినుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు, ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటిసర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్న ఎన్యుమరేటర్లు, కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యుమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యుమరేటర్లు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం. సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకువెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యుమరేటర్లను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యుమరేటర్లకు సర్వేపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు.మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. యావత్ దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు. ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఇతరత్రా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ సర్వే కొరకు జారీ చేసిన బుక్‌లెట్‌లో మొత్తం అవకాశాలున్నాయని ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. జిల్లాలో 1,55,999 ఇండ్లు ఉన్నాయని, సర్వే టీంలు 1300, ఎన్యుమరేటర్స్, 130 మంది సూపర్‌వైజర్లు ఉన్నారని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5 గం.లకు రిపోర్టు పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వే ప్రక్రియను సూపర్‌వైజర్లు,మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. విడియో కాన్ఫరెన్స్‌లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ బెంషాఆలం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనభోజన మహోత్సవం

పాలమూరు రెడ్డి సేవా సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహణ

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 9 ప్రభాతవార్త : పాలమూరు రెడ్డి సేవా సమితి, బిబిఆర్ ఫంక్షన్ హాల్, బికె రెడ్డి కాలనీలో శనివారం మహిళా విభాగం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉసిరి చెట్టుకు పూజలు చేసి మహిళలందరూ సామూహికంగా శ్రీ వెంకటేశ్వర గోవింద నామాలు జపించారు. అనంతరం ఉసిరి చెట్టు కింద సమావేశమై వనభోజనాల విశిష్టత గురించి తెలియపరుస్తూ ఈ వనభోజన కార్యక్రమం జీవితాంతం గుర్తుండిపోయే కార్యక్రమం అని తెలుపుతూ అలాగే మానవ మనుగడకు వనాలు చేసే మేలు అంతా ఇంతా కాదని భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని మనందరం సంరక్షించాలనే నిగూఢ సందేశాన్ని వన సమారాధన తెలియజేస్తుందని ఎవరు మర్చిపోలేనంత గొప్ప వనభోజనం చేసిన వాడు శ్రీకృష్ణ పరమాత్ముడు అని కార్తీక మాసం నాటికి వానలు ముగిసి వెన్నెల రాత్రులు ప్రారంభమై చలి అంతగా ముదరని సమశీతోష్ణ వాతావరణంలో మనసుకు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగించే మాసం ఈ కార్తీకమాసం అని ఆధ్యాత్మిక పరంగా శివకేశవులకు ప్రతిపాత్రమైనదని అందుచేత శివ కేశవ భక్తులు ఒకచోట చేరి ఐకమత్యంతో ఆనందంగా గడపడానికి అవకాశం కల్పించే మాసం ఈ కార్తీకమాసం. మొక్కలు చెట్లు పచ్చగా చిగుర్చి పరిశుద్ధమైన, ఆరోగ్యకరమైన ప్రాణవాయువును ప్రకృతిలో విహరింపజేసే మార్గం ఈ కార్తీకమాసం పుణ్యప్రదమైన ఈ కార్తీక మాసంలో దేవతారాధన చేసి నివేదనలు సమర్పించి ఆ ప్రసాదాన్ని కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరు భక్తి శ్రద్ధలతో ఆరగించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి ఛైర్‌పర్సన్ బెక్కరి అనిత, సేవా సమితి మహిళా విభాగ అధ్యక్ష, కార్యదర్శులు సరస్వతి, స్వరూప, కోశాధికారి శోభ, వనజ, వరలక్ష్మి, నర్మద, శశికళ, మీనాక్షి, హేమలత, నిర్మల, శ్రీలత, అనిత, రమాదేవి, విజయలక్ష్మి, రాజేశ్వరి, డా.చేతన, వినోద తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్‌రెడ్డి, సహాధ్యక్షుడు పసుల ధనుంజయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జి. వెంకట్రామారెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురెందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు టి.పరమేశ్వర్‌రెడ్డి, ఎస్.బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నా ఊరు గాయకుల ఎంపిక విజయవంతం

పాటలతో దద్దరిల్లిన రెడ్‌క్రాస్ సొసైటీ ప్రాంగణం.. న్యాయనిర్ణేతగా వ్యవహరించిన రచయిత వరంగల్ శ్రీనివాస్

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 9 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ బిల్డింగ్‌లో జరిగే నూరేండ్ల నా ఊరు గేయ కావ్యానికి గాయకుల ఎంపిక కార్యక్రమంలో సుమారు 140 మంది ఉమ్మడి జిల్లా కళాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 100 సంవత్సరాల పూర్వం సహజమైన పల్లె జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను కళ్లకు కట్టినట్లుగా రచించి రాబోయే తరాలకు ఈ విలువైన చరిత్రను అందించాలనే ఉద్దేశంతో 243 చరణాల గేయకావ్యాన్ని 243 మంది మట్టిలో మాణిక్యం లాంటి గొంతుకలను ఏరి పాడించి జానపద కళా రంగంలో నూతన ఒరవడి సృష్టించేందుకు వినూత్నమైన ఆలోచనతో ఈ బృహత్తరమైన కార్యక్రమం చేపట్టడం జరిగింది. చాలా రోజుల తర్వాత మొదటిసారి మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చిన కవి, గాయకులు సినీ సంగీత దర్శకులు వరంగల్ శ్రీనివాస్‌కు స్థానిక కళాకారులు శాలువా కప్పి సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాలమూరు జానపద కళాకారుడు జంగిరెడ్డి పెద్ద కుమార్తె స్ఫూర్తికి సభలో మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవిశంకర్, జయప్రకాష్, జక్క గోపాల్, రేలారే ప్రసాద్, దప్పు స్వామి, గోల్కొండ బుచ్చన్న, జూపాక శివ, గూడూరి మహేష్, కేశవులు, పరశురాం, టంకర శ్రీనివాస్, నర్సింహ, సంతోష, సువర్ణ, శైలజ కుమారి పాల్గొన్నారు.

నిబద్ధతతో కుటుంబ సమగ్ర సర్వేను పూర్తి చేయాలి

ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి ఐఎఎస్

సర్వేను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి ఐఎఎస్

కల్వకుర్తి, నవంబరు 9 ప్రభాతవార్త: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని, ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహద పడుతాయని ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి ఐఎఎస్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా పట్టణంలో ప్రారంభమైనటువంటి ఇంటింటి సర్వేను శనివారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రత్యేకాధికారి జి.రవి ఐఎఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై విస్తృత అవగాహన ప్రజలకు కల్పించాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని, వాటన్నింటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తీసుకొని రావాలన్నారు. సర్వేపై ప్రజలతో మమేకమైతేనే సందేహాలు ఏమిటో తెలుస్తాయని, తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహాలు పడకుండా ఎన్యూమరేటర్లకు సమాచారమివ్వాలని సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి ఆర్డీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ షేక్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలీస్ గ్రౌండ్ క్రికెట్ పోటిలో విజేతగా నిలిచిన వనపర్తి జట్టు

జిల్లా ఎస్పీకి అభినందనలు తెలిపిన క్రికెట్ కోచ్ లు, క్రీడాకారులు

వనపర్తి టౌన్ నవంబరు 9 ప్రభాత వార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణంలోని పోలీసు క్రీడ మైదానంలో వనపర్తి అభి క్రికెట్ స్పోర్ట్స్ అకాడమీ, మహబూబ్ నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ అకాడమీ ఇరుజట్లు కలిసి పోటపోటీగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. పోలీస్ క్రీడా మైదానాన్ని క్రీడలు ఆడడానికి అనువుగా మార్చి క్రీడాకారులను ప్రోత్సహించడం చాలా అభినందనీయమని అకాడమీ కోచ్ లు క్రీడాకారులు అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జట్టు వనపర్తి జట్టు పోటీపడటంతో వనపర్తి జట్టు విజయం సాధించింది. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్పీతో క్రికెట్ క్రీడాకారులు కలిసి క్రికెట్ ఆడడం చాలా సంతోషంగా ఉందని క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం పోలీసు మైదానాన్ని క్రీడలకు అనుకూలంగా మార్చామనీ, క్రీడ మైదానాన్ని క్రీడల్లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణించి దేశానికి రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బిసిఆర్బి ఇన్స్పెక్టర్, రవిపాల్ స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, వనపర్తి కి చెందిన అభి స్పోర్ట్స్ నుంచి క్రికెట్ కోచ్ శ్రీరాం బాబు, మహబూబ్ నగర్ పెవిలియన్ క్రికెట్ క్లబ్ పాషా, జిల్లా పోలీస్ గ్రౌండ్ నందు శిక్షణ పొందుతున్న క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కుటుంబ వివరాలను సర్వే ఫారంలో పొందుపరిచిన జిల్లా కలెక్టర్

సర్వే సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా కలెక్టర్

తెల్కపల్లి,నవంబరు9 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ శనివారం మధ్యాహ్నం మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా పరిశీలించారు. గన్నోజు లింగమూర్తి ఇంటిదగ్గర వారి కుటుంబ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకుని సర్వే ఫారంలో పొందుపరిచారు. ఒక్కో కుటుంబంలోని అందరి సమగ్ర వివరాలను తెలుసుకుని ఖచ్చితమైన సమాచారాన్ని ఫారంలో నింపాలని పంచాయతీ కార్